# చంద్రహారం

కథల సంపుటి



పొత్తూరి విజయలక్ష్మి

# చంద్రహారం

కథల సంపుటి

పొత్తూరి విజయలక్ష్మి

శ్రీ రిషిక పబ్లికేషన్స్
హైదరాబాదు

# CHANDRA HARAM

By **Pothuri Vijayalakshmi**

© Pothuri Vijayalakshmi

*First Edition* : 2009

*Price* : Rs. **120/- $ 10**

*For Copies* :

**AVK Foundation**
**Navodaya Book House**
**Prajashakthi Book House**
**Vishalandhra Book House**
Hyderabad

*Book Production* :
**T. Muralidhar Gowd**
**9393 176 552**

*Cover Design* :
**K.V.Bhima Rao**

*Typeset* :
**K.B.T. Kondaiah**

*Published by* :
**Sri Rishika Publications**
Flat No. 201; Vikasini Apartments
2-2-1121/3 & 3A, New Nallakunta,
Hyderabad - 500 044
Email : pvlakshmi8@gmail.com
Ph : 040-27637729

*Printed at :*
**Karshak Art Printers**
Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2761 8261, 2765 3348

*Publication partly Financed by*
*Potti Sriramulu Telugu University, Hyderabad*

# వారూ వీరూ ఒకరేట!

**సు**మారు పాతికేళ్ళ కిందట, మిత్రులు పొత్తూరి వెంకటేశ్వరరావుగారు 'ఆంధ్రప్రభ' సంపాదకులుగా ఉండే రోజుల్లో, ఒకసారి ఆయన్ని అడిగాను- "పొత్తూరి విజయలక్ష్మిగారు ఎవరండీ?" అని. "ఏమోనండీ, నాకూ తెలియదు!" అన్నారాయన. "ఈ మధ్య కొన్ని కథలు చూశాను. బాగా రాస్తున్నారామె", అన్నాను.

ఆ తరవాత కొంతకాలానికి, ఒక సత్సంగ కార్యక్రమ సందర్భంలో, చిరంజీవిరావు గారనే ఇంజనీరుగారూ వారి శ్రీమతి ఇందిరగారూ కనిపించారు. ఇద్దరూ గొప్ప స్నేహపాత్రులు, అమృతహృదయులు. ఎప్పుడు ఎక్కడ కనిపించినా ప్రసన్నంగా పలకరించి మాట్లాడేవారు. మా మధ్య, రాజకీయ-సామాజిక విషయాల అనవసరపు ప్రస్తావన ఎప్పుడూ రాలేదు. పరమహంస యోగానందగారిని గురించి, వారి బోధలను గురించి, పుస్తకాల గురించి, వారు స్థాపించిన యోగదాసత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా (సెల్ఫ్-రియలైజేషన్ ఫెలోషిప్) సంస్థను గురించి, వారికి సంబంధించిన వారిని గురించి మాత్రమే మాట్లాడుకొనేవాళ్ళం. అప్పట్లో నేను, యోగానందగారి 'ఆత్మకథ'ను తెలుగులోకి అనువాదం చేస్తూ ఉండటం కూడా దానికొక కారణం. అలాగే బేగంపేటలోని (1, చీకోటి గార్డెన్) యోగదా ధ్యానకేంద్రంలో కనిపిస్తూ ఉండే శ్యామలాంబగారికి కాని, శ్రీనివాసరావుగారికి కాని, వారి శ్రీమతి రాజ్యలక్ష్మిగారికి కాని, కామేశ్వరశర్మగారికి కాని, మరొకరికి కాని, యోగానందగారికి సంబంధించిన విషయాలమీద తప్ప పనికి మాలిన విషయాల మీద ఎన్నడూ ఆసక్తి ఉండేది కాదు.

అప్పుడప్పుడు ఈ మిత్రుల్లో ఎవరో ఒకరి ఇంట్లో కలుసుకొంటూ ఆధ్యాత్మిక సాధన విషయాలను గురించి మాట్లాడుకొంటూ ఉండటంవల్ల మా మధ్య ఉన్నతమయిన ఆత్మీయత వెల్లివిరుస్తూ ఉండేది.

చిరంజీవిరావుగారి ఇల్లు నల్లకుంటలో ఉంది. అదే ఆవరణలో మరొక ఇంట్లో వారి అక్కయ్యగారు (వారే అత్తగారు కూడా) ఉంటుండే వారు. అప్పుడప్పుడు వారి బావమరిది శివరావుగారు సెలవుమీద సకుటుంబంగా వస్తూండేవారు (రైల్వేలో డిప్యూటీ ఛీఫ్ ఇంజనీరుగా పనిచేసి ఇటీవలే రిటైరయారు). ఆయన భార్యపేరు విజయలక్ష్మి.

వారికిద్దరు పిల్లలు, శిరీష, ప్రవీణ్. అలా, శివరావుగారు ఒకసారి సెలవుమీద వచ్చినప్పుడు నేనూ మా ఆవిడ వాళ్ళింటికి వెళ్ళాం ఒకనాడు. "మా మరదలు పాటలు బాగా పాడుతుంది" అన్నారు ఇందిరగారు, ఆమెను పరిచయం చేస్తూ.

"అయితే ఇంకేం! ఇప్పుడు తప్పకుండా వినవలసిందే!" అన్నాను పాడమని ఆమెను అర్థిస్తూ. మా కోరిక మన్నించారామె.

"అయిగిరినందిని నందితమోహిని విశ్వవినోదిని నందినుతే!..." అంటూ మొదలయింది ఆమె పాట. అదేమీ మామూలు పాట కాదు; అది శంకరభగవత్పాదులు రచించిన మహిషాసురమర్దినీ స్తోత్రం! సుదీర్ఘమయిన సంస్కృత కవితామాలిక. అందులో ఎన్నెన్ని అర్థాలంకారాలు, శబ్దాలంకారాలు, గొలుసుకట్టు సమాసాలు! వాటి వాటి అర్థాలూ మలుపులూ విరుపులూ తెలిసినవాళ్ళు తప్ప అందరూ సరిగా పాడలేరు; పాడటానికి సాహసించరు. ఎత్తుకొన్న మొదటిపాటే 'అయిగిరినందిని...' కావడంతో, ఆమె చొరవకు మేము ఆశ్చర్యపోయాం. ఆమె కంఠస్వరంలో ఏమి మాధుర్యం! ఏమి మార్దవం! ఏమి లయవిన్యాసం! ఏమి గాంభీర్యం! మాటల పలుకుతీరుల్లో ఎంత సుస్పష్టత! ఎంత భక్తిరసానందసంధానం, అనాయాసంగా, అవలీలగా అంత పెద్దపాట ఆమె గొంతులో నుంచి జాలువారుతూ ఉంటే మమ్మల్ని మేము మరిచిపోయాం. ఆ తల్లి – మహిషాసుర మర్దిని – సన్నిధిలోనే ఉండిపోయాం చాలాసేపు.

ఆ తరవాత మరొకపాట, ఇంకొకపాట – తెలుగు, హిందీ, సంస్కృత భాషల త్రివేణీ వాహిని! ఆమె పాటలు వినడం ఒక అద్భుతమయిన అనుభవం అయింది. ఆ తరవాత కూడా మరికొన్నిసార్లు ఆమెచేత పాడించుకొని విన్నాం. ఒకసారి మా కోరికను మన్నించి శ్రీమతి ఇందిరాచిరంజీవిరావుగారలతోపాటు విజయలక్ష్మిశివరావు దంపతులు కూడా మా ఇంటికి వచ్చి మమ్మల్ని అలరించారు పాటలతో మాటలతో.

అదుగో – ఆ పాటలపేటిక అయిన విజయలక్ష్మిగారు రచనారంగంలో కూడా శ్రద్ధాళువన్న సంగతి, "పొత్తూరి విజయలక్ష్మి అన్న పేరుతో కథలు రాస్తూంటుంది" అని చిరంజీవిరావుగారు చెప్పడంవల్లనే తెలిసింది.అప్పుడెప్పుడో పొత్తూరి వెంకటేశ్వరరావు గారిని అడిగినా తెలియని సమాచారం, అనుకోకుండా చిరంజీవిరావుగారి ద్వారా తెలియడమే ఆశ్చర్యకరం, సంతోషకరం అయింది.

ఆ తరవాత నేను చూసిన పత్రికల్లో ఆమె కథలు కనిపించినప్పుడు ప్రత్యేకశ్రద్ధతో చదువుతుండేవాణ్ణి. 'చతుర' మాసపత్రికలో వచ్చిన 'శ్రీవారికి ప్రేమలేఖ', అదే పేరుతో సినిమాగా కూడా వచ్చింది. వీటికి తోడు కథలూ నాటికలూ ఆకాశవాణిద్వారా ప్రసారమవుతూ వచ్చాయి.

రచయిత్రుల్లో పొత్తూరి విజయలక్ష్మిగారిని గురించి విశేషంగా చెప్పవలసింది ఏమంటే, హాయిగా చదివించే ప్రసన్నమయిన శైలికి తోడుగా సున్నితమయిన హాస్యాన్ని జోడించి కథలో మనం లీనమయేటట్లు చేయడంలో దిట్టకావడం. ఆ కారణంగా ఆమెమీద హాస్యరచయితగా ముద్రపడిందంటారు; అదేదో మచ్చపడినట్లు అనుకోనక్కరలేదు. ఆ ప్రజ్ఞ అందరికీ రాదు; ఆ పేరూ రాదు. వచ్చినందుకు సంతోషించాలి, పైగా. ఆరోగ్యంగా ఉన్నవాళ్ళందరూ హాస్యమంటే ఇష్టపడతారు కనక, తప్పకుండా చదువుతారు. మానసిక వైద్యుల దగ్గర అపాయింట్‌మెంట్ కావలసినవాళ్ళ సంగతి మనకెందుకు? అయినా, హాస్య ప్రాధాన్యంలేని కథలే ముందుగా అందిస్తానంటున్నారామె.

ఇప్పుడు విజయలక్ష్మిగారు 'చంద్రహారం' చేయించుకున్నారు. ఒకటీ రెండూ కాదు – ఇది ఇరవైపేటల హారం. 'మేలిమీ కావాలి, మెడా తిరగాలి' అనుకోడం సరే – 'బరువూ పెరగాలి' అని అనుకున్నట్టున్నారు.

మొదటి కథలో రామచంద్రం, ''మామ్మ పాత గొలుసుకోసం అంత తాపత్రయపడ్డానని అందరూ నన్ను వెర్రివాడిలా చూశారు. వాళ్ళకంటికది పాత బంగారమే కావచ్చు. కానీ అది మామ్మకు ప్రతిరూపం'' అనడంలో ఎంత ఆర్ద్రత ఉట్టిపడుతోంది!

పెద్ద బంగళాల్లో వాళ్ళను చాలా మందిని, ఔట్ హౌస్‌లోంచి వచ్చే – పిడకలు, రాక్షసిబొగ్గు తెచ్చిపెట్టినపొగ ఉక్కిరి బిక్కిరి చేయడం సహజం. కాని గుండెనిండా ఆ పొగ పీల్చుకొని హాయిగా నిట్టూర్చడంలో వెలువడే మానవత్వ పరిమళం శారదలాంటి వాళ్ళకే తెలుస్తుంది (పొగ). ఆకలితో నకనకలాడే, పొరుగింటి కోడలు పిల్లకు చాటుగా, చల్లగదిలో ఆకువేసి నాలుగు ముద్దలు పెట్టే వరలక్ష్మమ్మలు ఎందరుంటారు? (తిథి నక్షత్రం), చిన్నప్పుడు అమ్మనూ తననూ ఆదుకొన్న అయ్యగారిని, వృద్ధాప్యంలో తాను ఆదుకోవాలన్న ఆత్రమున్న క్రిష్ణుడు ప్రేమపాత్రుడు (ఆసరా). నిలువెత్తుధనం పోసినా దొరకని ఆప్యాయతను స్వార్థంతో పోగొట్టుకొన్న మూర్తికి మిగిలేది పశ్చాత్తాపమే (ఎందుకు నాన్నా ఏడుస్తున్నావ్?).

'నోములు, వ్రతాలు, సీమంతాలు, నామకరణాలు, భోగిపళ్ళు, బొమ్మల కొలువులు, అన్నప్రాశనలు, అక్షరాభ్యాసం, పుట్టినరోజులు, పెళ్ళిరోజులు (ఏవీ వరస తప్పకుండా) – ఒకటేమిటీ" నిత్యకళ్యాణం పచ్చతోరణం'లా ఉండే ఇళ్ళు ఇప్పుడు కనుమరుగయి పోతూండటం మన దురదృష్టం కాదా (సజీవదృశ్యం).

'మనమూ మనుషులమే కాని దేవుళ్ళం కాదు కదా!' అన్న ఎరుక, కేసు విఫలమయినప్పుడు శస్త్రవైద్యులకు కలగడం మామూలే కాని, ఆ కేసు ఆప్తులదయితే,

గుండెలో బాకుతో పొడిచినట్లవుతుంది (వైద్యము–శిక్ష). 'మా అమ్మలాంటి మంచి అమ్మకు పుట్టిన కొడుకుని ఎంచి పెళ్ళిచేసుకుంటా'నన్న జవాబు స్వాభిమానపరురాలి దగ్గరినుంచి రావడం సబబే (రిప్లై). 'అందీ అందక చేజారిపోయిన మాతృత్వంలోని మాధుర్యం తనివితీరా చవిచూస్తూ పాపను గాఢంగా హత్తుకున్న భారతి నిజంగా అదృష్టవంతురాలు' (అమ్మ).

'పద్మసుందరి వెడ్స్ బాలాజీ L.D.' గంతకు తగ్గ బొంతల పెళ్ళి నిశ్చయం కథ. ఒకరినొకరు ఎప్పుడూ ఆడిపోసుకుంటూ ఉండే తోటికోడళ్ళమధ్య అర్జంటుగా సఖ్యత కుదరడం ఆశ్చర్యమే కదా (తోడికోడళ్ళు)!

'ఇటువంటి అదృష్టం కొడుకుకి కలిగించిన మహానుభావుడీయన!' అంటూ నిందాగర్భంగా, తండ్రిమీద అక్కసుతో అన్నవాడు ఆ తండ్రికి కొడుకు కావడంవల్లనే బతుకుతెరువు దొరికిందని సంతోషించకతప్పదు (గురుదక్షిణ). శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలుంటాయి (గుండెమీద బండ). "వియ్యాలవారికి వీసా ఉందా లేదా కనుక్కో. లేకపోతే నీ పని శ్రీమద్రమారమణ గోవిందోహరి!" అంటూ, కొత్తగా కొడుకు పెళ్ళికుదుర్చుకొన్న ఒక మిత్రుడికి సలహా ఇస్తాడు, ఒక అనుభవజ్ఞుడు (వియ్యాలవారూ – వీసా).

"డబ్బు మహా పాపిష్టిది. దాచినా దాగదు. మిగల ముగ్గిన జామపండులా, అరవిరిసిన సంపెంగ పువ్వులా, దాచినా దాని వాసన బయటికి కొడుతూనే ఉంటుంది (బాధితుడు).

'తాతయ్యగారి ఇల్లు' లాంటి హాలిడే రిసార్టులు ఏర్పడటం ఈ రోజుల్లో నగరవాసులకు చాలా అవసరం. దాన్ని పెట్టాలన్న ఆలోచన వచ్చినందుకు మహాలక్ష్మిని మెచ్చుకొని తీరాలి.

చెత్త నాశన సమస్యకు బండోడియా నిపుణులిచ్చిన సూచనలను స్వలాభాలకు అనుగుణంగా మలుచుకోడంలోనే ఉంది, దేశపాలకుల ప్రజ్ఞ (చెత్తకథ). మాధవుడు 'మహర్జాతకుడు' అయాడంటే జాతకంలో ఉన్నందుకు కాదు – మనిషిలో నిజాయితీ, నిర్వహణ దక్షత, మీదు మిక్కిలి మానవతాదృష్టి ముప్పేటగా కలవడంవల్ల!

మంచి కథలు రాసిన సౌభాగ్యవతిని మనసారా అభినందిస్తున్నాను; అభ్యుదయం కోరుతున్నాను.

*–పోరంకి దక్షిణామూర్తి*

# శుభాశీస్సులు

**శ్రీ**మతి పొత్తూరి విజయలక్ష్మి నాకు చిరపరచితురాలు. ఆమె రచయిత్రేకాదు. స్నేహశీలి. మా లేఖిని సాహితీ సాంస్కృతిక కార్యవర్గంలో ఉపాధ్యక్షురాలు.

ఆమె రచించిన 'చంద్రహారం' కథల సంపుటి నిజంగా ఆణిముత్యమే. నాకు తెలిసినంతవరకూ ఈమె హాస్యప్రియురాలు. ఆమె సునిశిత హాస్యం రచనలో ప్రతిబింబిస్తుంది. కానీ ఈ 'చంద్రహారం' చదివితే ఈ రచయిత్రిలో సామాజికపరంగా, మానవతా దృక్కోణంతో సునిశిత భావాలుకల రచయిత్రి మనకు కన్పిస్తుంది. ముఖ్యంగా పుస్తకానికి టైటిల్‌గా పెట్టిన చంద్రహారం కథ మన మనసుని కదిలిస్తుంది. భారతీయ స్త్రీలు గంగిరెద్దుల్లా వొంటినిండా బంగారు నగలు వేసుకుంటారనే వారికి ఈ కథ వారిది ఎంత తెలివిమాలిన ఆలోచనో, చెంపదెబ్బకొట్టి మరీ చెప్పినట్లు అనిపిస్తుంది. బంగారం అనేది భారతీయ స్త్రీకి ఆర్థిక పరమైన సెక్యూరిటీ. అది ఒక బ్యాంక్! ఈ కథలో చంద్రహారం ఎన్నిసార్లు ఆ కుటుంబాన్ని ఆర్థికంగా రక్షిస్తుందో, మనవడికి దానిపట్ల, మామ్మ ప్రతిరూపంగా, ఎంత ఎటాచ్‌మెంట్ ఉందో మనకి కన్పిస్తుంది. స్త్రీలు చదువులేకపోయినా సంసారాన్ని ఎంత బాగా నడుపుకొచ్చేవారో మామగారి పాత్ర మనకి తెలియజేస్తుంది.

ఇదే కాదు మిగతా కథలు, పొగ, వైద్యమూ– శిక్ష, వియ్యాలవారు– వీసా మొదలైనవి అన్నీ మంచి కథలే. ఈమె మరిన్ని మంచి కథలు రాయాలని ఆశిస్తున్నాను. కుటుంబంలో వుంటూ, సమాజంలోని వ్యక్తుల గురించి ఔపోసన పట్టినట్టు వ్రాయగలిగే నేర్పు, ప్రతిభగల పెద్దతరం రచయిత్రుల వారసురాలు పొత్తూరి విజయలక్ష్మి అని నేను ఖచ్చితంగా చెప్పగలను.

విజయలక్ష్మీ! నీకు నా శుభాశీస్సులు.

***– యద్దనపూడి సులోచనారాణి***

# ‘ఒక చిన్నమాట’

ఎలాగైతేనేం కథల సంపుటి వేయించేసుకున్నాను. చాలా కాలం మనరాష్ట్రానికి దూరంగా వుండిపోవడం వల్ల కథలన్నీ పుస్తకరూపంలో తేవాలనే ఆలోచనే లేదు. అడుగు పెట్టగానే పిడుగుపడింది అన్నట్లు నేను కలం పట్టేనాటికి కటుంబ నేపథ్యం కథావస్తువుగా తీసుకుని రాసే కథలు మరుగున పడుతున్నాయి. ఆ సమయంలో నేను రచనలు చెయ్యడం ప్రారంభించాను.

హాస్య ప్రధానంగా రచనలు చెయ్యడంవల్ల నా కథలు వెలుగు చూశాయి. నా పేరు చెప్తే హాస్యం గుర్తువస్తుంది పాఠకులకు. కానీ హాస్యం కాకుండా కూడా మరి కొన్ని కథలు రాశాను. ముందుగా ఆ కథలకే ప్రాధాన్యతను ఇస్తూ పుస్తకం వేయించుకున్నాను. ఈ సంపుటిలో కొన్ని హాస్య కథలకు కూడా చోటిచ్చాను.

1982లో నా రచనా ప్రస్థానం ప్రారంభం అయింది. మొదట్లో రాసిన కొన్ని కథలు, ఇప్పుడు చదివితే అంతబావుండవేమో అనిపించినవి పక్కనపెట్టాను. మరో మాట, ఈ ‘చంద్రహారం’ కథల సంపుటికి తోడు మరో రెండు కథా సంపుటాలు కూడా ప్రచురించుకుంటున్నాను. పుస్తకాల రూపంలో వస్తున్న నా కథలను పాఠకులు ఆదరిస్తారని నా నమ్మకం.

ఇక నా స్వవిషయానికి వస్తే నా జీవితంలో ఎక్కువభాగం పశ్చిమ బెంగాల్‌లోనే గడిచింది. మరికొన్ని రోజులు కర్నాటక, తమిళనాడుల్లో. ఇరవై ఒకటవ శతాబ్దంలో ఆంధ్రాలో అడుగుపెట్టాం. తెలుగు భాష అన్నా, తెలుగువారి జీవితాలు అన్నా నాకు తగని మక్కువ. అందుకే కథాంశాలుగా వాటినే ఎంచుకున్నాను. ఇపుడనిపిస్తుంది, పరాయిరాష్ట్రంలో నాకు ఎదురైన అనుభవాలను కథలుగా రాస్తే మరిన్ని మంచి కథలు వస్తాయని. త్వరలోనే ఆ దిశగా ప్రయత్నం చేస్తాను.

నా బాల్యం నా జీవితంలో మధురమైన ఘట్టం. నాన్నగారు వల్లూరు క్రిష్ణమూర్తి గారు. అమ్మ సత్యవాణి. నాన్నగారు పి.డబ్ల్యుడీ లో ఇంజనీర్‌గా పనిచేసేవారు. అమ్మ ఎక్కువ చదువుకోలేదు. కానీ ఆవిడకున్న ధైర్యసాహసాలూ తెలివి తేటలూ చాలా

కొద్దిమందిలో వుంటాయి. ఒంటరిగా ప్రయాణం చెయ్యడం, వున్నంతలో ఘనంగా బతకటం ఆవిడను చూసే నేర్చుకున్నాను. నన్నూ అన్నయ్యనీ చాలా గారాబంగా పెంచారు అమ్మా నాన్నా.

పెళ్ళయ్యాక చాలా మార్పువచ్చింది. అయినవాళ్ళకు అలవాటైన ప్రాంతానికీ అలవికానంత దూరం. అప్పట్లో ఫోన్లులేవు. చిత్తరంజన్ నించి ఉత్తరం రాస్తే పదిరోజుల తర్వాత అమ్మవాళ్ళకి చేరేది. వాళ్ళు వెంటనే సమాధానం రాసినా నాకు అందడానికి మరో పదిరోజులు. భాషరాదు. భాషరాకపోతే బతకలేం కదా! అందుకే నెలరోజుల్లో హిందీ మాట్లాడడం నేర్చేసుకున్నాను. తెలుగుతో సమానంగా అనర్గళంగా హిందీ మాట్లాడగలను. ఆ తర్వాత కూడా అవసరంకొద్దీ బెంగాలీ, కన్నడ, తమిళం నేర్చుకున్నాను గానీ అంత పట్టు లేదు ఆ భాషల మీద.

పిల్లలు పుట్టారు. పక్కా గృహిణిగా నా పాత్ర నేర్పుగానే నిర్వర్తించాను. పిల్లలు స్కూల్‌కి వెళ్ళిపోయాక ఖాళీ సమయం మిగిలిపోయేది. ఏదో కావాలి ఏదో చెయ్యాలి అనే ఆరాటం.

అప్పట్లో మా ఊళ్ళోని ఆంధ్ర సాంస్కృతిక సమితి వాళ్ళం వినాయక చవితికి పిల్లల చేత ప్రోగ్రాంలు చేయించేవాళ్ళం. ఆడపిల్లలచేత డాన్సులు చేయించేదాన్ని. మగపిల్లలు డాన్సు చేసేవాళ్ళు కారు అప్పట్లో. వాళ్లను నిరుత్సాహ పరచడానికీ మనసొప్పేది కాదు. వాళ్ళకోసం చిన్న నాటికలు రాశాను. అదే నా రచనకు ప్రారంభం.

ఆ తరువాత అలా కథలు రాయడం ప్రారంభించాను. మొదట్లో తిరిగివచ్చేవి. అన్నిరకాలూ ప్రయత్నించాక ఆఖరుగా హాస్యం రాశాను. 1982 సెప్టెంబర్‌లో నా మొదటి కథ "స్క్రిప్టు సిద్ధంగా వుంది. సినిమా తియ్యండి" ఆంధ్రప్రభ వీక్లీలో వచ్చింది. మరుసటి నెలలో 'ప్రేమలేఖ' నవల చతురలో వచ్చింది. చాలామంది విజయలక్ష్మలు అప్పటికే కథలు రాస్తున్నారని కొన్నాళ్ళు "జయంతి" కలం పేరుతో రాశాను. ఆ తరువాత అందరూ మందలిస్తే అసలుపేరుతోనే వెలుగులోకి వచ్చాను.

రచనా వ్యాసంగం నా పాలిటివరం. నాకిష్టమైన పాత్రలను సృష్టించుకోవచ్చు. ఆ పాత్రలను నా ఇష్టంవచ్చిన రీతిలో నడిపించుకోవచ్చు. అది నా లోకం. అక్కడ నేనొక్కతినే. ఈ అపురూపమైన అదృష్టాన్ని నాకు కలుగజేసిన ఆ భగవంతుడికి ప్రతిరోజూ కోటి కోటి నమస్కారాలు అందజేస్తూ వుంటాను. ఒక్కమాటలో చెప్పాలంటే నేను రచయిత్రిని కాకుండా వుంటే ఏ పిచ్చాసుపత్రిలోనో పేషెంటుగా వుండేదాన్నేమో.

నా భర్త శ్రీ శివరావుగారు తన వంతు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఇప్పటికీ అందజేస్తూనే వున్నారు. మాకు ఇద్దరు పిల్లలు. పెద్దది అమ్మాయి శిరీష, మా అల్లుడు

శ్రీనివాస్ ఐ.టి.సిలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు; కలకత్తాలో వుంటారు. మా బాబు ప్రవీణ్‌కుమార్. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. కోడలు రాధ ప్రస్తుతం షికాగోలో వుంటున్నారు. ఒక మనవడు శ్రీయష్ ప్రజ్వల్. ఒక మనవరాలు రిషిక. ఇది మా చింతలు లేని కుటుంబం.

నాకున్న ఆస్తి ఏమిటంటే నా స్నేహితులు. రైల్వేస్‌లో విమెన్స్ వెల్‌ఫేర్ ఆర్గనైజేషన్‌లో సెక్రటరీగా 24 ఏళ్ళు పనిచేశాను. ఉద్యోగంగా కాదు సోషల్ సర్వీస్. ఎన్నో ఊళ్ళు తిరిగాం. ఊరూరా మంచి స్నేహితులు. ఇటు రచయితలూ రచయిత్రులూ. మాది ఒక లోకం. మాదో మంచి గ్రూప్. అంతమంది పెద్దవాళ్ళతో పరిచయం. ఇదంతా నా అదృష్టంగా భావిస్తాను.

ఈ పుస్తకానికి ముందుమాట రాయమని ప్రముఖ రచయిత శ్రీపోరంకి దక్షిణామూర్తిగారిని అడగడానికి ఒక కారణం వుంది. రచనల ద్వారా ఎంతోమంది రచయిత(త్రు)లు పరిచయమేగానీ ప్రత్యక్షంగా నేను చూసిన మొదటి రచయిత శ్రీ దక్షిణామూర్తిగారే. ఎప్పటికైనా కథా సంపుటి వేస్తే దక్షిణామూర్తిగారిచేతనే ముందుమాట రాయించాలని అనుకునే దాన్ని. నా కోరిక నెరవేరింది. అడగ్గానే అంగీకరించినందుకు వారికి నా కృతజ్ఞతలు.

ఇక యద్దనపూడి సులోచనారాణిగారు నా అభిమాన రచయిత్రి. సెక్రటరీ నవల విడుదలైన కొత్తలో మా అమ్మకి సద్బుద్ధి పుట్టి నాకు సెక్రటరీ నవల కొనిచ్చేలా చూడమని గుడికెళ్ళి దేవుడికి మొక్కుకోవడం నాకింకా గుర్తే. జయంతి అని కలం పేరెందుకు పెట్టుకున్నానో మీకు అర్థం అయి వుంటుంది. ఆ కోరిక తీరనే లేదు. నా అభిమాన రచయిత్రి నాకు ఆశీస్సులందించారు. నాకంత కంటే ఏం కావాలి?

చక్కటి ముఖచిత్రంతో పుస్తకం అందాన్ని ఇనుమడింపజేసిన ప్రముఖచిత్రకారులు శ్రీ కె.వి. భీమారావుగారికి, వారిని పరిచయం చేసిన మా అన్నయ్య శ్రీ వి.వి.ఎన్.ఎస్. మూర్తిగారికి,

నా రచనలు ప్రచురించిన పత్రికల సంపాదకులకు ఇంత అందంగా ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దిన 'పుస్తక రూపశిల్పి', ప్రముఖ రచయిత శ్రీ తాళ్లపల్లి మురళీధర గౌడు గారికి, ఓపికతో డి.టి.పి చేసిన శ్రీ కె.బి.టి. కొండయ్య గారికి, సకాలంలో ముద్రించి యిచ్చిన కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ అధినేత శ్రీ జగన్మోహన్‌రెడ్డిగారికి నా ధన్యవాదాలు.

నా రచనలను ఆదరిస్తూ నన్నొక రచయిత్రిగా నిలబెట్టిన పాఠకులందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

*-పొత్తూరి విజయలక్ష్మి*

# కథా క్రమం


| | | |
|---|---|---|
| 1. | చంద్రహారం | 13 |
| 2. | పొగ | 20 |
| 3. | తిథి - నక్షత్రం | 30 |
| 4. | ఆసరా | 38 |
| 5. | ఎందుకు నాన్నా ఏడుస్తున్నావ్? | 46 |
| 6. | సజీవ దృశ్యం | 54 |
| 7. | వైద్యము - శిక్ష | 62 |
| 8. | రిప్లై | 80 |
| 9. | అమ్మ | 88 |
| 10. | పెద్దల శిక్షణ | 98 |
| 11. | హామీ | 102 |
| 12. | పద్మసుందరి వెడ్స్ బాలాజీ L.D. | 106 |
| 13. | తోడి కోడళ్ళు | 117 |
| 14. | గురుదక్షిణ | 127 |
| 15. | గుండెమీద బండ | 143 |
| 16. | వియ్యాలవారు - వీసా | 153 |
| 17. | బాధితుడు | 163 |
| 18. | తాతయ్యగారి ఇల్లు | 171 |
| 19. | చెత్తకథ | 180 |
| 20. | మహర్జాతకుడు | 189 |

# చంద్రహారం

**రా**త్రి ఎనిమిదిన్నర అయింది. భోజనంచేసి వచ్చానో లేదో ఇంటాయన పిలిచాడు.

"రామచంద్రా నీకు ఫోన్" అన్నాడు.

వెళ్ళి రిసీవర్ తీసుకున్నాను. నాన్నగారు.

"చిన్నా నేనురా!" అన్నారు.

"ఏమిటి నాన్నగారూ?" అన్నాను.

"చిన్నా! మామ్మ" ఇక ఆ తరువాత మాట్లాడలేక పోయారు.

నా గుండె జారిపోయింది. 'ఎప్పుడు?' అడిగాను.

"ఇప్పుడే పది నిముషాలు అయింది" అన్నారు.

"నేను వస్తున్నాను" అని చెప్పాను. చెప్పవలసిన వారికి చెప్పి డబ్బు సమకూర్చుకుని బస్టాండుకి వచ్చేసరికి ఆఖరి బస్ వెళ్ళిపోయింది.

రోడ్డుమీదికి వచ్చి ఒక లారీ దొరికితే అందులో ఎక్కాను.

అర్ధరాత్రి దాటింది, ఇల్లు చేరేసరికి. అడుగుపడలేదు. నాన్న వచ్చి తీసుకువెళ్ళారు. ఇంటి ముందు స్థలంలో నాలుగు తడికెలు కట్టి అందులో పడుకోబెట్టారు మామ్మని. ప్రశాంతంగా ఉంది. పెద్దవాళ్ళు కొంతమంది హరినామ స్మరణ చేస్తున్నారు.

రాత్రంతా మనుషులు వస్తూనే ఉన్నారు.

తెల్లవారి తొమ్మిది గంటలకి నాలుగు క్వాలిస్‌లు వచ్చాయి. హైదరాబాదునించి పెద్దనాన్న, అమ్మ, పెద్దత్తయ్య, చిన్నత్తయ్య, మామయ్యలు, వాళ్ళ పిల్లలూ అందరూ వచ్చారు.

మామ్మకేం తక్కువ? పిల్లలు ప్రయోజకులు అయ్యారు. మనవలూ వృద్ధిలోకి వచ్చారు. అందరం కలిసి ఆర్భాటంగా సాగనంపాం.

భోజనాలు అయ్యాక సెలవులు లేవని నా కజిన్స్ అందరూ తిరుగు ప్రయాణం అయ్యారు.

"నువ్వూ వస్తావుట్రా డ్రాప్ చేసి వెళ్తాం" అన్నాడు మా సూర్యం అన్నయ్య.

"లేదులే నేను పదిహేను రోజులు సెలవు పెట్టి వచ్చాను" అన్నాను.

"భేషైన పనిచేశావురా! నువ్వంటే మీ నాన్నకి కొండంత అండ" అన్నాడు తలపండిన తాతయ్య వరసాయన.

"ఎంతైనా వాడికి మామ్మంటే అభిమానం" అంది. మరో ముసలావిడ.

అమ్మకి కోపం వచ్చింది. "అభిమానాలు ఎవరికి లేవుట? పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసుకునేవాళ్ళకి అన్నేసి రోజులు సెలవులు దొరకద్దూ" అంది విసురుగా.

ఆ మాట నిజమే. మా పెద్దనాన్న పిల్లలు, అత్తయ్యల పిల్లలూ అందరూ పెద్ద పెద్ద ఉద్యోగస్తులు. వేలకొద్దీ సంపాదనలు. నేను ఒక చిన్న ఊళ్ళో గ్రామీణ బ్యాంకులో అటెండరుని.

నాకు చిన్నప్పటినుంచి చదువు అబ్బలేదు. ఇంట్లో ఉండి మామ్మ గారం ఎక్కువై పాడైపోతున్నానని తన వెంట తీసికెళ్ళాడు మా పెద్దనాన్న. వారం తిరక్కుండా పారిపోయి వచ్చేశాను. నా కర్మకి నన్నొదిలేశారు.

ఇంటరు గట్టెక్కించి ఇక చదవనని మొండికేస్తే బ్యాంకులో అటెండరు ఉద్యోగం ఇప్పించాడు మా పెద్ద మామయ్య.

మా అమ్మ బాధపడితే "వాళ్ళంతా బంగారాలు తింటారా, వీడు తినకపోతాడా" అంది మామ్మ.

రెండో రోజునుంచే మామ్మ కర్మ ప్రారంభించారు. అమ్మ, పెద్దనాన్న, అత్తయ్యలిద్దరూ మాత్రమే ఉన్నారు. మిగిలినవారంతా వెళ్ళిపోయారు.

ఇంటిపనంతా అమ్మ చూసుకుంటూ ఉంటే అమ్మ, అత్తయ్యలూ కబుర్లు చెప్పుకుంటూ కాఫీలు తాగుతూ కాలక్షేపం చేసేవాళ్లు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1536**

* * *

**Read other books of Pothri Vijayalakshmi @**

http://kinige.com/kbrowse.php?via=author
&name=Pothuri+Vijayalakshmi&id=546